


సోమవారం | 15 | జూన్ | 2026 ◆ పేజీలు : 3

# నీట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి సన్మానం



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** పరిధిలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన బొబ్బిళ్ళ పాటి నాగేశ్వరరావు సువార్త దంపతుల కుమారుడు విక్టర్ పాల్ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంక్ 1927 ర్యాంకుతో ఉత్తీర్ణులై IIT (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు) నందు నావల్ ఆర్కిస్ట్రర్ అండ్ ఒషన్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించిన బొబ్బిళ్ళపాటి విక్టర్ పాల్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబు రావు ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ABM చర్చ్ నందు సంఘ పెద్దలచే ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేద వర్గాలకు సహాయపడాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక పాస్టర్ చోరగుడి అశోక్ కుమార్, బొబ్బిళ్ళపాటి రమేష్, బొబ్బిళ్ళపాటి దేవ సహాయం, వేల్పుల బెంజిమెన్ , బొబ్బిళ్ళ పాటి క్రిస్టఫర్, బొబ్బిళ్ళపాటి విలియం స్థానిక మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు




- ప్రభుత్వం విద్యార్థుల కోసం కొత్త పథకం
- పుస్తకాలు, రాగిజావ పంపిణీ ప్రారంభం

# నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

**బోనకల్, జూన్ 14 (ప్రజాజ్యోతి):** సుదీర్ఘ వేసవి విరామానికి తెరపడింది. సరికొత్త ఆశలు, ఆశయాలతో తెలంగాణ వ్యాప్తంగా సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు 50 రోజుల పాటు సెలవుల మజాను ఆస్వాదించిన విద్యార్థులు..మళ్లీ పుస్తకాల సంచులు సర్దుకుని క్లాస్ రూమ్ ల వైపు అడుగులు వేయనున్నారు. విద్యార్థుల రాకతో ఇన్నాళ్లూ నిశ్శబ్దంగా ఉన్న స్కూల్ ఆవరణలన్నీ మళ్లీ పిల్లల సందడితో కోలాహలంగా మారనున్నాయి. కొత్త విద్యా సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలు ఇప్పటికే తరగతి గదులను శుభ్రం చేయించి సర్వం సిద్ధం చేశాయి. రాష్ట్రంలో దాదాపు 26,000 కు పైగా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలతో పాటు వేలాది ప్రైవేట్ విద్యాసంస్థలు సోమవారం నుంచి ఒకేసారి తెరుచుకోనున్నాయి.ఈ స్కూళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సుమారు 1.10 లక్షల మందికి పైగా ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది తమ విధులకు హాజరు కానున్నారు. నిజానికి జూన్ 12నే స్కూళ్లు తెరుచుకోవాల్సి ఉన్నప్పటికీ, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం జూన్ 15 కి

మిగతా 2 లో... ▸

# పనులలో రాజీ పడవద్దు... నాణ్యత పాటించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి





**సత్తుపల్లి జూన్ 14 (ప్రజాజ్యోతి )** ఇటీవల కృషి రోడ్ లో గల క్రిస్టియన్ భవన నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశారు. ఆదివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిర్మాణ పనులను పరిశీలించారు. అదేవిధంగా కృషి రోడ్ లో జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించి,అనంతరం ఆమె మాట్లాడుతూ పనుల వేగవంతం చేయాలని, క్వాలిటీ కచ్చితంగా ఉండాలి,పని విషయంలో రాజీ పడవద్దు అని అధికారులకు ఆదేశించారు. చేపట్టిన పనులు త్వరగా నిర్మాణం పూర్తయితే ప్రజలు సద్వినియోగం చేసుకుంటారు అని, పలు సూచనలు సలహాలు అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనులు ఉన్నాయని,ప్రజలకు మరింత సేవలు చేసేందుకు ఇంకా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్,సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# వేంసూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కాసర చంద్రశేఖర రెడ్డి

**వేంసూరు జూన్ 14 ప్రజాజ్యోతి** వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాసర చంద్రశేఖరరెడ్డి గారు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ అందర్నీ కలుపుకొని పని చేస్తానని మాట ఇచ్చారు అలాగని ఈ అవకాశాన్ని ఇచ్చేనటువంటి సత్తుపల్లి శాసన సభ్యురాలు రాగమయికి కృతజ్ఞతలు తెలిపారు మండలంలోని ప్రతి గ్రామ అధ్యక్షులతో కలుపుకొని పనిచేస్తానని మును ముందు కాలంలో కాంగ్రెస్ విజయాల కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కాసర చంద్రశేఖర్ రెడ్డి ఏం సిరిమల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికైనందుకు పలువురు నేతలు ఆనందం వ్యక్తం చేశారు కాసర సున్నితమైన స్వభావం గల వ్యక్తి అందరిని కలుపుకొని పనిచేస్తారు మంచి వ్యక్తి ఆయన మండల అధ్యక్షుడు ఉండటం చాలా ఆనందం కలిగే విషయం అని మండలంలోని పలువు నేతలు చెప్పుకొచ్చారు



# టిపిసిసి మండల అధ్యక్షుల నియామకానికి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం

- వైరా నియోజకవర్గ మండల కాంగ్రెస్ , పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల నియామకం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం మేరకు సింగరేణి (కారేపల్లి) మండల అధ్యక్షులుగా తోటకూరి రాంబాబును, ఏన్కూరు మండల అధ్యక్షులుగా స్వర్ణ శిరీషను,కొణిజర్ల మండల అధ్యక్షులుగా చోళ్ళ నాగేశ్వరరావును, వైరా మండల అధ్యక్షులుగా శీలం చంద్రశేఖర్ రెడ్డిని, వైరా పట్టణ అధ్యక్షులుగా వీరంశెట్టి సీతారాములును నియమించినట్లు ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.నూతనంగా నియమించబడిన మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు అభినందనలు తెలిపారు.అదేవిధంగా గత పది సంవత్సరాలుగా పార్టీ కొరకు కష్టపడి పని చేసిన మండల, పట్టణ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు,రాబోయే రోజులలో వారికి పార్టీలో

మిగతా 2 లో... ▸

## టిపిసిసి మండల అధ్యక్షుల నియామకానికి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి...)

సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నేడు ఉదయం 11.00 గంటలకు వైరా పట్టణంలోని కమ్మ వారి కల్యాణ మండపం నందు నూతనంగా నియమించ బడిన మండల,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల బాధ్యతల స్వీకరణ కార్య క్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు హాజరగుదురు.అనం తరం సమగ్ర ఓటర్ జాబితా సవరణపై వైరా నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల అవగాహన శిక్షణా కార్యక్రమం, ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి లోకేశ్ యాదవ్ హాజరగుదురు. కావున ఈ కార్యక్రమమును జయ ప్రదం చేయగలరు.

## నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

వాయిదా వేశారు. ఈ మూడు రోజుల పనిదినాల నష్టాన్ని భర్తీ చేసేందుకు జూలై 11న వచ్చే రెండో శనివారం నాడు పాఠశాలలను యథావిధిగా నడపా లని విద్యాశాఖ నిర్ణయించింది. పాఠశాల విద్యాశాఖ రూపొందించిన నూతన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది మొత్తం 227 పనిదినాలు ఉంటాయి. దీని ప్రకారం జూలై 31 లోపు ఫార్మేటివ్ అసెస్ మెంట్ (ఎఫ్ ఎ –1), సెప్టెంబర్ 21 నాటికి ఎఫ్ఏ –2, అక్టోబర్ 1 నుంచి 9 వరకు సమ్మేటివ్ అసెస్ మెంట్ (ఎస్ ఏ –1) పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పూర్తి విద్యా సంవ త్సరం 2027 ఏప్రిల్ 23తో ముగుస్తుంది, ఆ మరుసటి రోజు నుంచే విద్యా ర్థులకు మళ్లీ వేసవి సెలవులు ప్రారంభమవుతాయి. ప్రభుత్వ స్కూళ్లలో చదివే పేద విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా స్కూల్ తెరిచిన మొదటి రోజే ఉచి తంగా పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ ల పంపిణీ పూర్తి చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. దీనితో పాటు విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరచడం, బడికి వచ్చేలా ప్రోత్సహించే లక్ష్యంతో 'ప్రభుత్వం బ్రేక్ ఫాస్ట్' పథకాన్ని, రాగిజావ పంపిణీని కూడా ఈసారి పకడ్బందీగా అమలు చేయనున్నారు. కొత్త క్లాసులు, సరికొత్త పాఠాలతో ప్రారంభం కానున్న ఈ విద్యా ప్రయాణం కోసం అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## ఎనిమిదవ డివిజన్ లో SIR సర్వే నిర్వహణ

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకోవాలి...
- ఎనిమిదవ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సంఘాని వెంకటేష్....



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 8వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ –1లో ఆదివారం SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ, అర్హులైన ఓటర్ల వివరాల నమోదు, మార్పులు–చేర్పు లపై అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించారు. ప్రజలు తమ వివ రాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవ స్థను మరింత బలోపేతం చేయడంలో ఓటరు నమోదు ప్రక్రియ కీలకమని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీపీ రవీందర్, జీపీఓ నాగేంద్ర బాబు, 8వ డివిజన్ కౌన్సిలర్ శ్రీమతి సంఘాని సుశీలమ్మ, బీఎల్ఓలు జి. మణెమ్మ, కె. రమణ, 8వ డివిజన్ అధ్యక్షుడు కాలే చిన్ననాయుడు, మేరుగు రమేష్, ఎస్కే రషీద్, ప్రసాద్, దేగల వీరమ్మ, పిల్లిగుండ్ల వాసవి పాల్గొన్నారు.

## తిరుపతమ్మ మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి



**సత్తుపల్లి జూన్14(ప్రజా జ్యోతి)** పట్టణంలోని 18 వ వార్డు లోగల బడే తిరుపతమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యు లకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మానస రాము ఉన్నారు.

# ఏదులాపురం 5వ వార్డులో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ బానోత్ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కల్పించారు. శిబిరంలో ప్రజలకు ఉచితంగా రక్తపోటు (బీపీ), షుగర్ పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సల హాలు అందించారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషోర్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, శ్రీను, అలాగే వినయ్, పుల్లయ్య పాల్గొని శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందిం చారు. దేవి శ్రీ క్లినిక్, వరంగల్ క్రాస్ రోడ్ ఆధ్వర్యంలో డాక్టర్ దేవిశ్రీ, డాక్టర్ శ్యాంప్రసాద్ ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 5వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ బానోత్ నాగేంద్ర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం. ఆరోగ్యవంతమైన 5వ వార్డు నిర్మాణమే మా సంకల్పం" అని పేర్కొన్నారు.

## కొలిక్కి వచ్చిన మత్స్యకారుల పంచాయతీ..!

- నేటి నుంచి చెరువుమాధారం చెరువులో చేపల వేట



**నేలకొండపల్లి, జూన్ 14 ప్రజా జ్యోతి :** గత కొంత కాలంగా మత్స్యకారుల మధ్య నెలకొన్న పంచాయతీ ఎట్టకేలకు ముగిసింది. ఆదివారం చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సర్వ సభ్య సమావేశం ను నిర్వహించారు. చెరువులో చేపల వేట కు సంబంధించి సభ్యుల మధ్య అభిప్రాయబేధాలు ఉండ టంతో కొంత కాలంగా వివాదం.జరుగుతుంది. ఆదివారం సమావేశంలో సభ్యుల మధ్య జరిగిన చర్చలలో కొలిక్కి వచ్చాయి. సభ్యులంతా ఏకగ్రీవం కు అమోదం తెలిపారు. చేపల వేట సాగించాలని తీర్మానించారు. సోమవారం నుంచి చేపల వేట సాగించాలని నిర్ణయించారు. రెండో రోజు సభ్యులకు ఇంటికే చేపల వాటాను పంపించాలని సభ్యులు కోరారు. మూడో రోజు గ్రామ ప్రజలకు రూ.100 చొప్పున విక్రయించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు ఖాసిం, ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి వెన్నబో యిన పృధ్వీ, డైరెక్టర్స్ బలరాం, శేషయ్య, యడవల్లి వెంకమ్మ, సభ్యులు మస్తాన్, ధీరావత్ బాలాజీ, యడవల్లి సైదులు, వెన్నబోయిన శ్రీనివాసరావు, తేజావత్ లాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లను సద్వినియోగం చేసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్



**నేలకొండపల్లి, జూన్ 14 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాల లను సద్వి నియోగం చేసుకోవాలని నేలకొండ పల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ను అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విద్య కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉచిత పాఠ్య, నోట్ పుస్త కాలను పంపిణీ చేస్తుందన్నారు. మధ్యాహ్నం భోజనం తో పాటు, నాణ్యమైన విద్య ను అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉత్తమ బోధన ఉంటుం దని తెలిపారు. ప్రభుత్వ బడులను అనేక రూపాలలో అభివృద్ధి చేస్తుందని అన్నారు. సోమవారం నుంచి పాఠశాలల ప్రారంభం సందర్భంగా బడిబాటలో భాగంగా పాఠశాలలో చేర్పించాలని కోరారు. గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కార్య కర్తలు ప్రభుత్వ బడుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

## బారసాల వేడుకలో చిన్నారిని ఆశీర్వదించిన బానోత్ మనిషా మదన్ లాల్



**వైరా జూన్ 13 ప్రజా జ్యోతి** వైరా మండల పరిధిలోని గౌండ్ల పాలెం గ్రామంలో బొల్లం అనిల్ కుమార్, వసంత దంపతుల కుమార్తె బారసాల వేడుకలు ఆది వారం ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో, బంధువులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణకుమారి, కామినేని శ్రీనివాసరావు, శ్రీదేవి, పరుచూరి రామారావు, పాడి పండ్ల కృష్ణప్రియ, బొడ్డు రంగయ్య, వెంకటేశ్వరరావు, బొడ్డు నాగ ప్రతాప్, నల్లమల భద్రం, పుచ్చకాయల బాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యకు స్పందించిన కమల్ పాషా

- 20 వార్డును శుభ్రపరిచిన కమల్ పాషా



**సత్తుపల్లి జూన్14(ప్రజా జ్యోతి)** పట్టణంలోని కృషి రోడ్ లో గల సత్తుపల్లి టవర్స్ వెనక ముళ్ళ పొదలతో, చెట్లతో ఉండటంతో కొండచిలువ వచ్చిందని స్థానికులు మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ దృష్టికి స్థానిక ప్రజలు తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన సిబ్బంది జెసిబి సహాయంతోటి పొదలుగా ఉన్న ఏరియాను పూర్తిగా శుభ్రం చేయించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతలో ముందు ఉంచుతామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అండదండలుగా ఉంటామని, ప్రజల కోసం పని చేస్తున్నామని తెలి యజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# దాహార్తి తీర్చిన సేవా హస్తం

- రూ.2.40 లక్షలతో మూడు ఉచిత చేతి పంపుల ఏర్పాటు
- సిడిఎ కార్యదర్శి, ఏఐ సిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్



**కల్లూరు, జూన్ 14: ప్రజా జ్యోతి** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మండలంలోని లింగాల, పోచారం గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని కప్పలబంధం గ్రామంలో మొత్తం రూ.2.40 లక్షల వ్యయంతో మూడు ఉచిత మంచినీటి చేతి పంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ చేతి పంపులను సీడీఏ కార్యదర్శి, అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ. ఎనోష్ కుమార్ ఏర్పాటు చేయగా కప్పలబంధం గ్రామంలో, పోచారం ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ, మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణతో కలిసి సిడిఏ కార్యదర్శి ఏనోష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవ ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రజల కష్టాలను తెలుసుకున్న వెంటనే స్పందించి సీడీఏ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా చేతి పంపులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనానికి స్వచ్ఛమైన నీరు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ సేవే పరమావధిగా సీడీఏ సంస్థ నిరంతరం పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, తాగునీటి రంగాల్లో సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని చెప్పారు. గ్రామాల్లో ఉచిత మంచినీటి పంపులు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించిన సీడీఏ సంస్థకు, రెవ ఎనోష్ కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మహిళలు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## "సర్" పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బసీరుద్దీన్
- బోనకల్ స్టడీ సర్కిల్ లో పాఠం బోధిస్తున్న బషీరుద్దీన్



**బోనకల్, జూన్ 14 (ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా సమగ్ర విచారణలో భాగంగా ప్రతి ఒక్కరూ "సర్" పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు. ఆదివారం అధ్యయనం లో భాగంగా బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ స్టడీ సర్కిల్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనే విషయంపై సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అవగాహన కల్పించారు. బషీరుద్దీన్ పాఠం బోధిస్తూ ఈ నెల 25వ తేదీ నుండి వచ్చే నెల 24వ తేదీ వరకు ఓటర్ల సమగ్ర సర్వే నిర్వహిస్తారని, ఆ సర్వేను బి ఎల్ ఏ లు చాలా జాగ్రత్తగా పర్యవేక్షించాలని లేనిపక్షంలో అర్హత ఉన్న వారి ఓట్లు కూడా గల్లంతయ్యే అవకాశాలు ఉన్నాయని. అందుకే ప్రతి బిఎల్ఎ సర్ పై పూర్తి అవగాహనతో ఉండాలని సర్ గురించి సమగ్ర వివరణ ఇచ్చారు. ఈ స్టడీ సర్కిల్ కి పార్టీ నియమించిన బి.ఎల్.ఏ లు ,మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, శాఖ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# నాణ్యమైన ఎరువులు ఇత్తనాలు రైతులకు సబ్సిడీపై అందించాలి

- రాష్ట్ర సహాయ కార్య దర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి డిమాండ్




**పాలేరు ఆర్.సీ జూన్ 14 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల పరిధిలోని పాలేరు గ్రామం చాపల అప్పయ్య నగర్ లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ కూసుమంచి మండల మహాసభ మాతంగి రామ స్వామి అధ్యక్షతన జెండా ఆవిష్కరించి. అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించటం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు స్వామినాధన్ సిఫారసు c2 ప్లస్ 50 ప్రాతిపదికన మద్దతు ధర ఇచ్చి రైతులను 2022 కల్లా ధనిక రైతులను చేస్తానని చెప్పిన మాటలు వచ్చి మోసం అని తేలిపోయింది వ్యక్తం వ్యక్తం.రైతులను ముంచేటువంటి మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి 750 మంది రైతులను బలి తీసుకుందన్నారు. హిందూ ఫాసిజం ఒకపక్క కార్పొరేట్ అనుకూల విధానాలతో డబల్ ఇంజన్ సర్కారు ముందుకు పోతుందని విమర్శించారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పూర్తిగా తగ్గించి వాటి ధరను విపరీతంగా పెంచిందన్నారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వకుండా కేంద్రం నాటకాలు ఆడుతుందని మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయిన తర్వాత యుద్ధం పేరు చెప్పి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిత్యవసర వస్తువుల రేట్లు పెంచడం మూలంగా సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.కేంద్రం నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం అత్యంత బాధాకరం. బిజెపి పాలనలో కార్పొరేట్లు బలపడి దేశాన్ని శాసించి స్థాయిలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులు లక్షలాదిగా ఉన్నారని వారి రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పండిన పంటలు నెలలకొద్దీ మార్కెట్లో కాపలా కావల్సిన పరిస్థితి ఉందన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. నూతన కమిటీ. అధ్యక్షులు మాతంగి రామస్వామి కార్యదర్శి చెరుకుపల్లి వీరయ్య సహాయ కార్యదర్శి చాపల సత్యనారాయణ ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న సభ్యులుబత్తుల వీరన్న ,నోముల రంగారావు,పోటు లక్ష్మయ్య ,బుర్ర సైదులు,దాట్ల వీరస్వామి, రెడ్డిబోయిన సంజీవరావు, ఈ కార్యక్రమంలో శీలం సుదర్శన్. గోపి రవి. కనకం గోపయ్య. కాంపాటి మధు. లింగ. చాపల రామయ్య. మదికుంట్ల సత్యం. చాపల కృష్ణయ్య. పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కే కల్పన. మున్నా సుశీల. నాగమణి. హైమా ఉమా ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ శిక్షణ

- శిబిరంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి మర్యాదపూర్వకంగా కలిసిన
- కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు.



**నేలకొండపల్లి, జూన్ 14 ప్రజా జ్యోతి :** టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై బీఎల్ఏలకు శిక్షణ శిబిరం ఆదివారం జరిగింది. హైదరాబాదులోని గాంధీభవంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లను కాంగ్రెస్ నాయకులు, మోటాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతం, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. శిక్షణ శిబిరంలో పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గా కడవెండి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్స్ కడవెండి శ్రీనివాస్ మా (కొదుమూరి ప్రమీలా జగన్నాథం )స్వగృహమున నేడేగిన శుభ సందర్భంలో కష్టాల్లో ఉన్నప్పుడు, చేతిలో చిల్లిగవ్వ లేనప్పుడు లేదా ఏం చేయాలో తోచనప్పుడు కొందరు దేవదూతల్లా మన జీవితాల్లోకి వస్తుంటారు. అలాంటి ఒక గొప్ప వ్యక్తి గురించి నాలుగు మంచి మాటలు నిజమైన ఆపద్బాంధవుడు,మాటలతో సరిపెట్టకుండా, చేతల్లో సాయం చూపిస్తూ విపత్కర పరిస్థితుల్లో కొండంత అండగా నిలిచే వ్యక్తి ఆయన.నిస్వార్థ గుణం తాను చేసే సాయం వెనుక ఎలాంటి లాభాన్ని ఆశించకుండా,ఎదుటి వ్యక్తి కష్టాన్ని తన కష్టంగా భావించే గుణం ఆయనది.నమ్మకానికి నిలువుటద్దం.నేను న్నాను అనే ఆయన ఒక్క మాట చుట్టూ ఉన్న చీకట్లను తరిమేసి, ఎంతోమంది గుండెల్లో కొత్త ఆశలను, ధైర్యాన్ని నింపుతుంది. మానవత్వానికి నిదర్శనం సమాజంలో మానవత్వం మంటగలిసిపోతోందనుకునే రోజుల్లో, తన దయాగుణంతో తనే ఒక ఉదాహరణగా నిలుస్తూ అందరికీ స్ఫూర్తినిస్తున్నారు.ఇలాంటి వ్యక్తులు ఉండటం వల్లే ఈ లోకం ఇంకా ఇంత అందంగా ఉంది.కడవెండి శ్రీనివాసు ని చిరుశాలువాతో సత్కరించనైనది. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ జోన్ చైర్మన్ తేలు కుంట్ల ధనంజయ ఇరువురం కలిసి సత్కరించైనది .కొదుమూరి జగన్నాథం ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ కన్వీనర్ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తదితరులు పాల్గొన్నారు.



## రేగళ్ల వెంకటలక్ష్మికి ఘనంగా నివాళులు

- నివాళులర్పించిన బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ



**బోనకల్, జూన్ 14 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ విశ్రాంత ఉద్యోగి రేగళ్ల నాగేశ్వరరావు సతీమణి రేగళ్ల వెంకటలక్ష్మి (68) శనివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ వారి స్వగృహానికి వెళ్లి వెంకటలక్ష్మి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలు వెంకటలక్ష్మికి, భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరీదు శేషు, బిఆర్ఎస్ నాయకులు తేళ్లూరి రమేష్, మల్లెల వేలాద్రి, రేగళ్ల వీరయ్య తదితరులు ఉన్నారు.